



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 23 మే 2025 - పేజీలు 8





# త్వరలోనే గుంటూరు ఇన్నర్ రింగ్?

**ఇన్నర్ రింగ్ రోడ్డుపైకి త్వరలో వాహనాలు ఎక్కబోతున్నాయి. గుంటూరులోని ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. దీంతో రోడ్డుకి ఇరు ప్రక్కల ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు మార్గం సుగమం అయింది. రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను కూడా పూర్తి చేస్తారు. దీంతో ఇన్నర్ రింగ్ రోడ్డు 3 నిర్మాణం పూర్తవుతుంది. గత వైసిపి పాలనలో ఈ రోడ్డు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రింగ్ రోడ్డు పనుల్లో కదలిక తెచ్చా రు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.48 కోట్లు ఖర్చు అవుతుందని చనా వేశారు...**

**- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- త్వరలోనే గుంటూరు ఇన్నర్ రింగ్?
- రోడ్డెక్కనున్న వాహనాలు
- త్వరలో భూసేకరణ పూర్తి
- ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల్లో కదలిక
- పరిహారం అందజేత

నిర్మాణాలను తొలగించే ప్రక్రియ వేగవంతం

గుంటూరు నగరాభివృద్ధిలో అత్యంత ప్రధానమైన ఇన్నర్ రింగ్? రోడ్డు 3వ దశ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ రోడ్డు గత వైఎస్సార్సీపీ పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకుండా ఆగిపోయిన సంగతి తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రింగ్? రోడ్డు పనుల్లో కదలిక తీసుకొచ్చింది. భూసేకరణను కొలిక్కి తేవడం, స్థలాలు కోల్పోతున్నవారికి పరిహారం ఇవ్వడంతో నిర్మాణాలను తొలగించే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. రోడ్డు నిర్మాణానికి రూ. 48 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు. రాజధాని రాకతో సీఆర్‌డీఏ పరిధిలోకి: ఇన్నర్ రింగ్? రోడ్డుని 2005లో వీజీటీఎం వుడా ప్రతిపాదించింది. ఆ తర్వాత 2010-14 మధ్యకాలంలో తొలి దశలో ఆటోనగర్ నుంచి రెడ్డిపాలెం మీదుగా 4.7 కిలోమీటర్ల మేర అమరావతి రోడ్డు వరకు నిర్మాణం పూర్తయింది. 2014లో అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతినగర్ వరకు 2వ దశలో రూ. 29.08 కోట్లతో 2 కిలోమీటర్ల మేర నిర్మించారు. రాజధాని మిగతా 3వ పేజీలో




# మహిళాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత వెల్లడి
- బాధ్యతలు స్వీకరించిన సుజాత
- కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని ప్రజా సమస్యలు పరిష్కారం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొస్తున్న నూతన సంస్కరణలకు అనుగుణంగా రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ పని చేస్తుందని రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత తెలిపారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (మహిళా ప్రాంగణం) లోని ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ గా పీతల సుజాత రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో పదవి స్వీకారం చేశారు. తొలుత మహిళా ప్రాంగణం ఆవరణలోని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు, కూటమి నేతలు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరికి హృదయ పూర్వకంగా నమస్కారాలు, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి మిగతా 3వ పేజీలో

# పొన్నూరులో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల

**పొన్నూరు, మేజర్ న్యూస్**

పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారికి హనుమజ్జయంతి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత స్వామివారికి వేకువ జామున పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల గజమాలలతో కన్నుల పండుగగా అలంకరించారు. అతిపెద్ద ఏకశిలా విగ్రహం, అత్యంత మహిమాన్వితమైన స్వామి వారు కావడంతో భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీ స్వామివారి అతిపెద్ద మూలవిరాట్ కు లక్ష తమలపాకుల, లక్ష మల్లెల అర్చన నిర్వహించారు. శ్రీ ఆంజనేయ సహస్రనామార్చన చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ కు అర్చక స్వాములు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు పులిహోర, చక్కెర పొంగలి, మంచినీరు, మజ్జిగ భక్తులకు పంపిణీ చేశారు. ఇరుముడులు చెల్లించుకునేందుకు హనుమాన్ దీక్షాపరులు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.





## వైయస్ఆర్ నాయకుల అక్రమ అరెస్టులు తగదు

- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైద్యుల విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్
- హరికృష్ణ ఎందుకు అరెస్టు చేశారు?



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడైన ఉప్పుతోళ్ల ఎల్లయ్య కుమారుడు హరికృష్ణ ను గురువారం తెల్లవారుజామున దాచేపల్లి సిఐ భాస్కరరావు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు విషయం తెలుసుకున్న డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ దాచేపల్లి పోలీస్ స్టేషన్ చేరుకున్నారు హరికృష్ణను ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నిస్తే ప్రశ్నించారు. అన్యాయంగా అక్రమంగా రాజకీయ నాయకులు చెప్పారని వైఎస్ఆర్సిపి నాయకులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో చితక బాధితే తగిన మూల్యం భవిష్యత్తులో చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. కొంత సమయం పోలీసులకు అశోక్ కుమార్ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## దాడికిఖండన

వినుకొండ మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలోని కొండ్రాముట్ల గ్రామంలో రేషన్ డీలర్గా పనిచేస్తున్న నర్సారెడ్డిపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజకీయ ఒత్తిళ్లతో నర్సారెడ్డిని రేషన్ డీలర్ పదవి నుండి తొలగించారు. దీనిపై న్యాయపరంగా పోరాటం చేసిన నర్సారెడ్డి కోర్టులో విజయం సాధించి, అధికారులకు షాపు తిరిగి అప్పగించాలని ఆదేశాలు పొందారు. ఈ తీర్పుతో అసంతృప్తికి లోనైన టీడీపీ నేతలు గార్లపాటి చిన్న నరసయ్య ఆధ్వర్యంలో కొందరు వ్యక్తులు నర్సారెడ్డిపై పసుపులేరు బ్రిడ్జి సమీపంలో దాడి చేశారు. ఈ ఘటనలో నర్సారెడ్డి గాయపడగా, స్థానికుల సహకారంతో వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోగా వెన్నుముకకు ఇబ్బందిగా ఉన్నందున గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, నర్సారెడ్డిని ఆసుపత్రిలో పరామర్శించిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు స్పందించారు. ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అభివృద్ధిని పక్కనపెట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, లేదా నేరుగా దాడులకు పాల్పడుతూ రాజకీయ కక్ష తీర్చుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. ప్రజల నమ్మకంతో న్యాయబద్ధంగా గెలిచినవారిపై ఇలాంటివి చేయడం సునకనందం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు..

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ



**గుంటూరు క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్:** గుంటూరు నగరం లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధి రామ నామ క్షేత్రం సమీపంలో గురువారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈస్ట్ డి ఎస్ పి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సిఐ శివప్రసాద్, ఎస్ఐలు, సిబ్బంది ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా వాహనాలపై విధించే ఈ చలానాలను పరిశీలించారు. మూడు అంతకంటే ఎక్కువ చలానాలు ఉన్న వాహనాలను సీజ్ చేశారు. ఈ సేవలో చాలానాలను చెల్లించి రసీదు తీసుకువస్తేనే తమ వాహనాలను తిరిగి యజమానులకు అప్పగిస్తామని సీఐ శివప్రసాద్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## లాలుపురంలో హనుమాన్ జయంతి వేడుకలు

**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు లాలుపురం గ్రామం పాటిమీద ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక అలంకారాన్ని ఏర్పాటు చేశారు. పాటిమీద ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వెల్లివెల్లి వారిపాలెం లో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు.

**ఏటుకూరులో..**

ఏటుకూరు బైపాస్ ఆంజనేయ స్వామి ఆలయం, గ్రామంలోని ఆలయాల్లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు చోట్ల భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# వైసీపీ యువనేత ఉప్పుతల హరికృష్ణ అరెస్ట్ అక్రమం

- ఖండించిన గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి
- హరికృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం.
- దాచేపల్లి సీఐ.భాస్కర్ తీరుని తప్పుపట్టిన కాసు
- సిఐ భాస్కర్ని చట్టం ముందు నిలబెడతాం..



**దాచేపల్లి,మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువనేత ఉప్పుతల హరికృష్ణ అక్రమాల అరెస్ట్ ని గురజాల మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి గురువారం తీవ్రంగా ఖండించారు. దాచేపల్లి సిఐ భాస్కర్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ వైస్సార్సీపీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న తంగెడ గ్రామంలో %ఎఱ% భాస్కర్ టిడిపి నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ ఉద్రిక్త పరిస్థితులు వచ్చేలా ప్రోత్సహిస్తున్నారు. టిడిపి నాయకుల జేబులో మనిషిగా సిఐ భాస్కర్ పనిచేస్తూ రెడ్ బుక్కు రాజ్యాంగన్ని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. సిఐ వ్యవహరిస్తున్న తీరు చట్టానికి, రాజ్యాంగానికి తీవ్ర వ్యతిరేకమని, టిడిపి నాయకుల మెప్పుకోసం వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి అన్ని రకాలుగా చిత్రహింసలు గురి చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. హరికృష్ణ ఆయన తండ్రి ఎల్లయ్య ఉపాధి కోసం తెలంగాణలో ఉంటున్నారని టిడిపి నాయకులు చెప్పారని అక్రమంగా కేసు పెట్టి జైలు పాలు చేయడం ఎంతవరకు సబమని ఆయన ప్రశ్నించారు. సిఐ భాస్కరరావు వ్యవహరిస్తున్న తీరుపై తాము కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామని, ఇప్పటికే అనేక పిటిషన్లు భాస్కర్ పై హైకోర్టులో వేశామని మాజీ ఎమ్మెల్యే కాసు చెప్పారు. ప్రస్తుతం విదేశీ పర్యటలో ఉన్న కాసు మహేష్ రెడ్డి వైఎస్ఆర్సిపి యువనేత ఉప్పుతల హరికృష్ణ అక్రమ అరెస్టును తెలుసుకొని తక్షణమే స్పందించారు. మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు అందరితో ఆయన ఫోన్లో మాట్లాడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నేతలకు సూచనలు చేస్తున్నారు. పోలీసుల చెరలో ఉన్న హరికృష్ణను తక్షణమే కోర్టు లో హాజరపరిచేలా చర్యలు తీసుకోవాలని కాసు మహేష్ రెడ్డి కోరడంతో వైఎస్ఆర్సిపి మండల నాయకులు అంతా హరికృష్ణ కుటుంబానికి అండగా నిలిచారు. హరికృష్ణ అక్రమ అరెస్ట్ గురించి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి కూడా ఆయన తీసుకెళ్లారు. వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ బృందాన్ని తక్షణమే దాచేపల్లి పోలీస్ స్టేషన్కు పంపించి హరికృష్ణకు అండగా నిలిచారు. పోలీసుల అక్రమ కేసుల్లో హరికృష్ణ ఇబ్బంది పడకుండా మహేష్ రెడ్డి విదేశాల్లో ఉండి కూడా తన కార్యకర్తలను కాపాడుకునేందుకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచారు. విదేశాలనుంచి తిరిగి వచ్చిన వెంటనే హరికృష్ణ కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా కలిసి తాను మనోధైర్యం కల్పిస్తానని మహేష్ రెడ్డి చెప్పారు.

# లిక్కర్ స్కాం పేరుతో వైసీపీ పై తప్పుడు ప్రచారం

- ఏపీ లిక్కర్ స్కామ్పై మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు
- చ్రందబాబుకు లొంగీ పోయిన విజయసాయిరెడ్డి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి భగ్గుమన్నారు. వ్యక్తులను మేనేజ్ చేస్తూ తన వైపు తిప్పుకుంటున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చంద్రబాబుకు లొంగి పోయారని అన్నారు. కూటమికి మేలు చేసేందుకే విజయసాయి రెడ్డి ఎంపీ పదవికి రాజీనామా చేశారని జగన్ స్పష్టం చేశారు. ప్రలోభాలకు లోనై విజయసాయి పదవిని అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే లిక్కర్ స్కామ్ పేరుతో వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగారని జగన్ మండి పడ్డారు. గురువారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్ మద్యం షాపులను ప్రభుత్వం నిర్వహిస్తే లంచాలు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. ఏపీలో రకరకాల బ్రాండ్ల మద్యం అమ్ముతున్నారని, ఆ పేర్లు గతంలో ఎప్పుడూ వినలేదంటూ కొన్ని పేపర్లు చూపించారని జగన్ విమర్శించారు. బేతాళ కథలతో లిక్కర్ కేసులో అరెస్టులు చేస్తున్నారని ఆరోపించిన జగన్, అరెస్టైన నిందితులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి లిక్కర్ కేసుతో ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. మిథున్రెడ్డి, రాజ్ కేసిరెడ్డి, ధనుంజయ్రెడ్డి, కృష్ణమోహన్రెడ్డి, వాసుదేవరెడ్డికి లిక్కర్ పాలసీకి సంబంధం ఏంటని జగన్ నిలదీశారు. రాజ్ కేసిరెడ్డికి కేశినేని చిన్నితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, లిక్కర్ ఫైల్ ఒక్కటైనా సీఎంవోకు వచ్చినట్టు చంద్రబాబు నిరూపించగలరా? అని వైఎస్ జగన్ నిలదీశారు. 2014 నుంచి 2019 మధ్య భారీగా మద్యం కుంభకోణం జరిగిందని జగన్ ఆరోపించారు. 2014 నుంచి 19 మధ్య జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ మీద ఉన్నది నిజం కాదా? అని జగన్ అన్నారు. 2019–2024 మధ్య లిక్కర్ సేల్ తగ్గిందన్న జగన్.. ఒక్క కంపెనీకి లైసెన్స్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. లాభాపేక్ష లేకుండా వైసీపీ సర్కార్ అమ్మకాలు జరిపిందని జగన్ చెప్పారు. స్కామ్ జరగక పోయినా.. జరిగినట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. లిక్కర్ కేసులంటూ తప్పుడు ఆరోపణలతో వైసీపీ నేతలతో పాటు అధికారులను వేధిస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు.


# సత్తెనపల్లిలో శ్రీ హనుమాన్ శోభా యాత్ర

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ నారాయణ సేన నగర సంకీర్తన బృందం ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభా యాత్ర (బైక్ ర్యాలీ)కన్నుల పండుగగా, హిందువుల ఐక్యత, భక్తి భావనను చాటుతూ కొనసాగింది. ముందుగా పోలీసు వారి అనుమతి తీసుకొని గురువారం సత్తెనపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిరం లో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిధులు సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ లు కొల్లిపర కాశీ విశ్వనాథం, యెల్లినేడి రామస్వామి వారి చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం డాక్టర్ నరహరిరెడ్డితో కలిసి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది. సత్తెనపల్లి పట్టణ సీఐ నరహరి నాగమల్లేశ్వరరావు పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్య అతిథులు హనుమాన్ జెండా ఊపి శోభా యాత్ర ప్రారంభం చేశారు. హిందూ బంధువులు అందరు జై శ్రీరామ్...జై హనుమాన్.. జై భజరంగబలి...భారత్ మాతా కు జై...మాతరం, మాతరం వందేమాతరం... అంటూ గడపలోపే కులం, గడప దాటితే హిందువులం అని నినాదాలు చేశారు. ఈ శోభా యాత్ర 1000 మందితో, 700 బైకులు తో జరిగింది. నారాయణ సేన నగర సంకీర్తన బృందం, హిందూ బంధువులు అందరు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం చేపట్టిన నారాయణ సేన నగర సంకీర్తన బృందం వారికి, దీనికి అన్ని విధాలుగా ఆర్ధికంగా, హార్దికంగా, సేవ రూపంలో కృషి చేసిన వారికి, సత్తెనపల్లి డి.ఎస్.పి ఎమ్.హనుమంతరావు, సత్తెనపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి నాగమల్లేశ్వరరావు, పట్టణ పోలీసు వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అడుగులు

## -ఎంఎస్ఎంఈ మంత్రి డాక్టర్ శ్రీనివాస్




ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ శ్రీనివాస్

తాడేపల్లి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రమైన, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. భవిష్యత్తు విద్యుత్ వాహనాలదేనని, వాటిని ప్రోత్సహించేందుకు సబ్సిడీలు, రాయితీలతోపాటుగా అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. విజయవాడ క్లబ్‌లో గురువారం ప్రముఖ విద్యుత్ వాహనాల ఉత్పత్తుల తయారీ సంస్థ డీజేటీ హైకా ఆధ్వర్యంలోని అధునాతన ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మంత్రి డా. శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాను ప్రోత్సహించే దిశగా ఒక అద్భుతమైన అడుగు ఇది అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీజేటీ హైకా అభివృద్ధి చేసిన 60 కిలోవాట్ డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 240 కిలోవాట్ డీసీ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 3.3 కిలోవాట్, 7.4 కిలోవాట్ ఏసీ ఛార్జర్‌లను రాష్ట్రంలో ప్రారంభించడం ఒక గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు. విద్యుత్ వాహనాలు(ఈవీ) శబ్ద, వాయు కాలుష్యాలను తగ్గించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. పర్యావరణ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో సమాజం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అందుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఆధారిత వాహనాల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. మనం నివసించే పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవడమే కాకుండా, స్వచ్ఛమైన సాంకేతికత, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించాలని మంత్రి డా. శ్రీనివాస్ కోరారు. తద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని అభిప్రా యపడ్డారు. దేశీయంగా ఈవీ విస్తృతిని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సబ్సిడీలు, ప్రోత్సాహకాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. ఈ సహకారం వినియోగదారులు, వ్యాపారులు పర్యావరణహిత వాహనశ్రేణి వైపు మారడాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

పలు రాష్ట్రాలతోపాటు ఏపీలోనూ..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీజేటీ హైకా సంస్థ ఈవీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ల అతిపెద్ద తయారీదారుగా అవతరిస్తోందని మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విశాఖపట్నంలో పరిపాలనా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని, రాష్ట్రమంతటా సేవలను విస్తరిస్తోందని వివరించారు. డీజేటీ హైకా ఇప్పటికే హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు సహా దేశంలోని పలు ఇతర ప్రాంతాలలోనూ ఈవీ చార్జింగ్ మెషిన్లను అందుబాటులోకి తెచ్చిందని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తన పరిధిని విస్తరిస్తోందని పేర్కొన్నారు. వినియోగదారులు సులభంగా సేవలు పొందేలా గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో సొంత మొబైల్ యాప్‌ను అందుబాటు లోకి తేవడాన్ని మంత్రి అభినందించారు. ఈ యాప్ ఈవీ వినియోగదారులు ఛార్జింగ్ స్టేషన్లను గుర్తించడానికి, ఇంటిగ్రేటెడ్ పేమెంట్ గేట్‌వే ద్వారా సురక్షితమైన చెల్లింపులు చేయడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అలాగే డీజేటీ హైకా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు పూర్తిగా ఆటోమేటెడ్ అని, వాటిని వినియోగించడానికి ఎవరి సహకారం అవసరం లేదని స్పష్టం చేశారు. ఇది పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉంటుందని ఎంఎస్ఎంఈ మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజేటీ హైకా వ్యవస్థాపకులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సేవలు ప్రారంభించిందని, ఏపీలో మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల ఎంటర్‌ప్రైజెస్ అధినేత యడ్ల పార్ధసారథి తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ" జయప్రదం చేయం

‘తాడేపల్లి, మేజర్ న్యూస్ జూన్ 5వ తేదీన రాష్ట్ర ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. అనంతరం చలో విజయవాడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సంఘానికి తమ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు మురళి, కార్యదర్శి మాధవరావు, ఉపాధ్యక్షులు సుభాషిణి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం అందరి బాధ్యత : ఎమ్మెల్యే నసీర్

## పాత గుంటూరులో మేయర్ తో కలిసి శానిటేషన్ డ్రైవ్ నిర్వహణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం స్థానిక తొమ్మిది, పది వార్డులోని సుద్దపల్లి డొంక, యాదవుల బజార్ అలీ నగర్ బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రాంతాల్లో నగర మేయర్ కోవెలమూడి నానితో కలిసి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు బాలాజీ నగర్ రోడ్ లో మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగుల విస్తరణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులుకు సూచించారు. పాత గుంటూరు ప్రాంతంలో నూతన డ్రైయిన్లు, రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర ప్రజలు కూడా పారిశుధ్య నిర్వహణలో అధికారులకు సహకరించాలని కోరారు. సిబ్బంది



ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని, ఈ విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా సహించమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కొందరు అధికారులు పనితీరు మార్చుకోవట్లేదని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని హెచ్చరించారు.

# త్వరలోనే గుంటూరు ఇన్నర్ రింగ్?

(మొదటి పేజీ తరువాయి)

రాకతో ఈ ప్రాంతం సీఆర్‌డీఏ పరిధిలోకి మారింది. 3వ దశలో పలకలూరు మార్గానికి అనుసంధానం చేస్తూ 4.25 కిలోమీటర్ల మేర నిర్మాణానికి సీఆర్‌డీఏ రూ.33 కోట్లతో పనులు చేపట్టినా వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు సాగలేదు. ఇంక స్వర్ణభారతినగర్ వద్ద 382 ఇళ్లను రోడ్డు విస్తరణలో తొలగించాల్సి ఉంది. సమస్య పరిష్కారం: కూటమి ప్రభుత్వం వచ్చాక భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారితో ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు చర్చించారు. ఇందులో ఇప్పటికే ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు పొందినవారు 290 మంది ఉన్నారు. మిగిలినవారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రూ. 6.35 కోట్ల పరిహారం వెంటనే పంపిణీ చేయడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో సీఆర్‌డీఏ తదుపరి చర్యలు చేపట్టింది. అభివృద్ధికి రాదారి: రింగ్‌రోడ్డు 3వ దశ నిర్మాణం పూర్తి అయితే పేరేచర్ల నుంచి ఆటోనగర్ వద్ద విజయవాడ మార్గాలకు అనుసంధానం అవుతుంది. పల్నాడు, రాయలసీమ, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు ఇన్నర్ రింగ్? రోడ్డు మీదుగా అమరావతి, విజయవాడ మార్గాల్లోకి చేరుకోవచ్చు. అటు పలకలూరు, ఇటు జేకేసీ కళాశాల రోడ్డువైపు నుంచి అనుసంధానం ఏర్పడి ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుంది. సీఆర్‌డీఏ నిర్మాణం చేపట్టేలా చర్యలు:భూసేకరణ రోజుల వ్యవధిలో పూర్తి చేసి భూమిని సీఆర్‌డీఏకి అప్పజెబుతామని గుంటూరు నగరపాలకసంస్థ అధికారులు సీఆర్‌డీఏ ఇప్పటికే రింగ్ రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసింది. 80 అడుగుల విస్తీర్ణంతో 1.91 కిలోమీటర్ల మేర రహదారికి అవసరమైన భూమి సేకరిస్తున్నామని వివరించారు. సీఆర్‌డీఏ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకున్నాక తదుపరి ప్రక్రియ చేపడతారని అధికారులు చెబుతున్నారు.


# మహిళాభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)



చేస్తుందని, ముఖ్యంగా మహిళల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ ద్వారా నిస్సహాయస్థితిలో ఉన్న మహిళలకు ఆదరణ కల్పించడంతోపాటు వారిని మంచి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దటానికి అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందేలా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత 2014 - 19 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూటమీ ప్రభుత్వంలోను మహిళలు స్వయంగా వారి కాళ్లపై వారు నిలబడేలా అవసరమైన అన్ని కార్యక్రమాలను చేపట్టడానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని అమ్మకు వందనం పథకం త్వరలోనే అమలు చేస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమల్లోకి తీసుకురానున్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు నైపుణ్య శిక్షణతో పాటు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత ను రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మజ, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ రమణశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి విజయలక్ష్మి, కృష్ణా జిల్లా మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జుబేదా పర్వీన్, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత కుటుంబ సభ్యులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు జాతీయ రహదారి ఓబుల నాయుడుపాలెం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త చింతా సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం ప్రదర్శన భక్తులను అలరించింది. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక అలంకారాన్ని ఏర్పాటు చేశారు.

## నియామక పత్రాన్ని అందజేసిన జడ్పీ చైర్మన్ క్రిస్టినా



**గుంటూరు జిల్లా పరిషత్, మేజర్ న్యూస్:**
పల్నాడు జిల్లా రాజుపాలెం మండల ఎంపీడీవో ఆఫీస్ సబార్డినేటుగా కూరాకుల అర విందుకు నియామక పత్రాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా, డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ, గురువారం అందజేశారు. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాల యంలో ఈ కార్యక్రమం జరిగింది. కారుణ్య నియామకాలలో భాగంగా అరవిం దుకు ఈ ఉద్యోగ బాధ్యతలు లభించాయి. కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్, ఏవో జి. రాజారత్నబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'అన్నదాత సుఖీభవ పథకం' లబ్ధిదారుల నమోదు



**నూజెండ్ల మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రం నందు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకమునకు రైతుల వివరాలు నమోదు చేయునట్లు వ్యవసాయ విస్తరణ అధికారి యల్.ఎలీషా తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 13175 లబ్ధిదారులను అన్నదాత సుఖీభవ పోర్టల్ లో నమోదు చేశామన్నారు. ఇంకా అర్హత ఉండి నమోదు చేసుకొని రైతులు ఈనెల 25వ తేదీలోపు సమీప రైతు సేవా కేంద్రంలో ఆధార్, పొలం పాసుపుస్తకం వివరాలు తెలియజేసి నమోదు చేయించుకోవాలని కోరారు.

## 9, 10 డివిజన్లలోని రోడ్లను సైడ్ డ్రైన్స్ లో పూడిక తీయండి

### - నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు మేజర్ న్యూస్:**
గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 9, 10 డివిజన్లకుసంబందించిన సుద్దపల్లి డొంక, యాదవుల బజార్, అల్లి నగర్, బాలాజీ నగర్ ప్రాంతాలలో అకాల వర్షాలు కారణంగా ఆధ్వన్నంగా ఉన్న రోడ్ల ను సైడ్ డ్రైన్స్ లో పూడిక పనులు సత్వరమే శుభ్రం చేయాలనీ అధికారులను ఆదేశించి తదుపరి స్థానిక ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకొంటున్న నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని), గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ , జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాస్ , స్థానిక 9, డివిజన్ 10 డివిజన్ల కార్పొరేటర్లు యల్లావుల అశోక్, షేక్ మీరవాలి, జీఎంసీ ఎస్ ఈ నాగమల్లేశ్వరరావు, జీఎంసీ సిటీ ప్లానర్ రాంబాబు,జీఎంసీ సీఎంహెచ్ ఓ డాక్టర్ అమృతం, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, స్థానిక ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగాంధ్ర 2025 ని గుంటూరు నగరంలో విజయ వంతం చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి గుంటూరు నగరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమ అమలుపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2014 జూన్ 21న యునైటెడ్ నేషన్స్ ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రకటించిందని, ప్రస్తుతం 10 ఏళ్లు నిండి 11వ దినోత్సవాన్ని వైజాగ్ లో నిర్వహించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారన్నారు. అందుకు తగిన విధంగా షుమారు 5 లక్షల మందికి తగ్గకుండా గిన్నీస్ రికార్డ్ సాధించేలా వచ్చే నెల 21న వైజాగ్ లో యోగా దినోత్సవంను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడానికి కృషి చేస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా నగరంలో ఆసక్తి కల్గిన వారు వెబ్ సైట్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని విజయవంతం చేయాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025ని గుంటూరు నగరంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రేట్ పెయర్స్, సీనియర్ సిటిజన్స్, ఎన్సీసి, ఎన్ఎస్ఎస్ విద్యార్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యోగాంధ్ర 2025పై నగరంలో పోస్టర్స్, వాల్ రైటింగ్, బ్యానర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్గిస్తామన్నారు. యోగా చేయాలనుకునేవారు, మాస్టర్ ట్రైనర్లు, యోగా గురువులుగా వైజాగ్ కి వెళ్లడానికి ఆసక్తి కల్గిన వారు yogandhra.ap.gov.in వెబ్ సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే నగరంలో వార్డ్ సచివాలయాల పరిధిలో కార్యదర్శుల ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రలో భాగంగా ఒక్కో జిల్లాకు ఒక థీమ్ ప్రకటించిందని, అందులో భాగంగా గుంటూరు జిల్లాకు కల్చరల్ వింగ్ ఇచ్చిందని, జూన్ 20 తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే కల్చరల్ సెషన్ లో పాల్గొనే ఆసక్తి కల్గిన వారు కూడా వెబ్ సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందాం

### నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**
వార్డ్ ల వారీగా సమగ్ర పారిశుధ్య పనులను మెగా క్లీన్ ద్వారా చేపట్టి నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం స్థానిక 9,10వ వార్డ్ ల్లోని సుద్దపల్లి డొంక, యాదవుల బజార్, అలీ నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏ మొహ్మద్ నసీర్ తో కలిసి పర్యటించి మెగా క్లీన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డ్ స్వచ్ఛ వార్డ్ గా తీర్చి దిద్దుకోవడానికే మెగా క్లీన్ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం, డ్రైనేజి, రోడ్లు వంటి మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. వారంలో 2 వార్డ్ లను ఎంపిక చేసుకొని మెగా క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. స్తానిక శాసన సభ్యులు కోరిన విధంగా మణి హొటల్ సెంటర్ నుండి బాలాజీ నగర్ రోడ్ ని మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులకు విస్తరణ చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్, శాసన సభ్యుల సూచనల మేరకు నగరంలో ఒక్కో వార్డ్ ని ప్రత్యేకంగా మోడల్ వార్డ్గా చేపట్టడానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. వార్డ్లో సాధారణంగా విధులు నిర్వహించే కార్మికులతో పాటు అదనంగా 225 మంది కార్మికులతో ప్రతి వీధిని, డ్రైన్ల ను శుభ్రం చేయడం, అనధికార హోర్డింగ్స్, బోర్డ్ లు ఉంటే తొలగించడం జరుగుతుందన్నారు. పాత గుంటూరు ప్రాంతంలో నూతన డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర ప్రజలు కూడా డ్రైన్లపై ర్యాంప్ లు, స్టెప్స్ నిర్మాణం చేసి మురుగు పారుదలకు అడ్డంకులు కల్గిస్తున్నారని, వాటిని వారే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి సిబ్బందే తొలగిస్తారని స్పష్టం చేశారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. వార్డ్ ల వారీగా పేరుకోపోయిన చెత్త కుప్పలను తొలగించడం, మౌలిక వసతుల కల్పనను ఈ ప్రత్యేక డ్రైవ్ లో చేపడతామన్నారు. క్షేత్ర స్థాయిలో కొందరు కార్యదర్శులు, సిబ్బంది విధుల్లో నిర్లిప్తంగా ఉంటున్నారని, అటువంటి వారు పని తీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి, కార్పొరేటర్లు యల్లావుల అశోక్, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, సంకూరి శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## "స్వరనీరాజనం"ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**
గాన గంధర్వుడు డాక్టర్ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించు కొని జూన్ 1వ తేదీన ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణమండపంనందు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగే తెలుగు సినిమా పాటల పోటీల స్వరనీరాజనం ఆహ్వాన పత్రికను వెల్దుర్తి లోని స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ బాలు పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళా పరిషత్ పేరుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు, గట్ల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ నిర్వహించనున్నారు.

# కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు పవన్

## మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసిన ఆళ్ల హరి



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

దేశం పట్ల భక్తి , సమాజం పట్ల బాధ్యత, ప్రజలపై ప్రేమ కలిగి భవిష్యత్ తరాల బంగారు భవిత కోసం తనను తాను అంకితం చేసుకున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పురుడుపోసుకున్న జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణమని జనసేన అగ్రనేత , రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నాలుగు వందలు చేసిన సందర్భంగా జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరిని అయన అభినందించారు. పవన్ కళ్యాణ్ మేధోమధనం నుంచి ఏర్పడ్డ జనసేన సిద్ధాంతాలు ప్రజల్ని ఎంతగానో ఆలోచింప చేస్తున్నాయన్నారు. ఒక మూసలో కొట్టుకుపోతున్న రాజకీయాల్లో సమూల మార్పు తీసుకురావాలని మొదలైన జనసేన ప్రస్థానం నేడు దేశ రాజకీయాల్లోనూ తన ప్రభావాన్ని చూపించటం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధతలకు నిలువెత్తు రూపమైన పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని కొనియాడారు. పార్టీ సిద్ధాం తాలూ, తన భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్త లను వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే గొప్ప నేత పవన్ కళ్యాణ్ అన్నారు. దేశంలో ఏ పార్టీలో లేని విధంగా పార్టీ సభ్యత్వ నమోదుతో ఐదు లక్షల ప్రమాద భీమా పాలసీని తెచ్చిన పార్టీ ఒక్క జనసేనదేనంటూ పేర్కొన్నారు. గత వైసీపీ దుర్మార్గాలను క్షేత్రస్థాయిలో ధీటుగా ఎదుర్కుంటూ పార్టీ శ్రేణులు చేసిన పోరాటాలను ప్రజలెప్పటికి మరచిపోరన్నారు. కూటమి విజయంలో క్రియాశీలక సభ్యుల కృషి వెలకట్టలేనిదంటూ జనసైనికుల్ని , వీర మహిళల్ని నాదెండ్ల మనోహర్ ప్రశంసించారు.

# ఏపీజీఈఏ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి



**తెనాలి(కొల్లిపర), మేజర్ న్యూస్ :**

జూన్ 5వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగనున్న రాష్ట్రకౌన్సిల్ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అందరూ హాజరుకావాలని దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి టి.మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుంటూరు పూర్ణ ప్రసాద్ కోరారు. గురువారం కొల్లిపర తహసిల్దార్,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ, రిజిస్ట్రేషన్ సిబ్బందిని కలసి సమావేశానికి ఆహ్వానించారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వివరిస్తామని, ఉద్యోగుల పక్షపాతిగా మన ముఖ్యమంత్రి మన మనస్సులలో స్థిరస్థాయిగా గుర్తుండేటట్లు మంచి పిఆర్ సి ఇస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ మీరావలి, జాయింట్ సెక్రెటరీ నూకవరపు శ్రీలక్ష్మీ కుమారి, కార్యవర్గసభ్యులు కొల్లిపర తహసీల్దార్ గుమ్మడి సిద్ధార్థ, మండల అభివృద్ధి అధికారి వీరమాచనేని విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్. ఎం.ఆదినారాయణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, ఇఓపిఆర్డి సిహెచ్. భార్గవ్, పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,ఎం.శ్రీలక్ష్మీ కుమారి, ఫిజికల్ డైరెక్టర్స్ సూర్యప్రకాష్, దేవదాస్,వీఆర్వోలు భాస్కర్,సుష్మ, ప్రసాద్ సచివాలయసిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# వినుకొండలో ఈ నెల 31న మెగా ఉద్యోగ మేళా: చీఫ్ విప్ జీవీ




**వినుకొండ మేజర్ న్యూస్:**

జగన్ ప్రభుత్వ నిర్వాకంతోనే రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని ధ్వజంమెగా ఉద్యోగ మేళా గోడపత్రికలు విడుదల చేసిన జీవీ, మక్కెనయువత కోసం ఈ నెల 31న వినుకొండలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఐదేళ్ల పాటు పరిశ్రమలను చావుదెబ్బ తీసి, ప్రభుత్వ ఉద్యోగాలను పేరపట్టిన జగన్ నిరుద్యోగులను నరకయాతనకు గురిచేశారని వాటన్నింటినీ ఇప్పుడు సరిదిద్దుతున్నామన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలు, నిర్వాకంతో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిందని అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పననే మొదటి ప్రాధాన్యంగా తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన గోడపత్రికలను గురువారం డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఉద్యోగ మేళాలో 25 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చేసిన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 99512 14919, 91005 66581, 77029 21219 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. ఐటీ, ఫైనాన్స్, మ్యానుఫ్యాక్చర్, సాఫ్ట్‌వేర్, రిటైల్ రంగాలు చెందిన కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. టెక్ మహీంద్రా, డైకిన్, అప్స్‌టెక్ సొల్యూషన్స్, అమర్‌రాజా, ముత్తూట్ ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెటిరో, అపెక్స్ సొల్యూషన్స్, మెడ్‌ప్లస్, ఎస్‌బీఐ కార్డు సహా 25 కంపెనీలు హాజరవుతున్నాయన్నారు. ఉదయం 9 గంటలకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. అర్హత బట్టి కంపెనీలు జీత భత్యాలు చెల్లిస్తాయన్నారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదివిన ఫ్రెషర్స్‌ని కూడా నియమించుకుని శిక్షణ ఇస్తారన్నారు.

**కూటమి ప్రభుత్వంపై వైకాపా, జగన్‌వి కారుకూతలు**

మెగా ఉద్యోగ మేళా గోడపత్రిక విడుదల సందర్భంగానే మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు జగన్ రెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ అహర్నిశలు రాష్ట్రాభివృద్ధికి కష్టపడుతున్నారని, అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకు వస్తున్నారని చెప్పారు. వినుకొండ ప్రాంత యువతకు ఎక్కువగా ఉద్యోగాలు రావాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు వైసీపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేక పోగా అమర్‌రాజా, లులు లాంటి పరిశ్రమలను తరిమికొట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, జానీ, బత్తుల గోవిందరాజులు, టిఎన్ఎస్ఎఫ్ నర్రా కిషోర్, ప్రశాంత్, పాల్గొన్నారు.




# జ్ఞాన దీపికను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తనయుడు నిఖిల్



**మాచవరం, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా, గురజాల నియోజక వర్గం, మాచవరం మండలం, మాచవరం గ్రామంలోని "చిట్టిప్రోలు జగన్నాథం – అన్నపూర్ణమ్మ ఆర్యవైశ్య కళ్యాణ మండపము" నందు "చిట్టిప్రోలు నరసింహారావు – ఉమా పార్వతి ల కుమార్తె చిరంజీవి జ్ఞానదీపిక" పుష్పాలంకరణ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు యువ నాయకులు యరపతినేని నిఖిల్ విచ్చేసి చిరంజీవి జ్ఞానదీపిక ని ఆశీర్వదించడం జరిగింది. జ్ఞాన దీపికను ఆశీర్వదించిన వారిలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు ఎడ్లపల్లి రామారావు, యామని రామారావు, కొల్లి కృష్ణమూర్తి, చల్లపల్లి నరసింహారావు, పుసులూరి రామయ్య, కాశి మాల సవిరి బాబు, పిల్లుట్ల సర్పంచ్ ఎల్ శివ పార్వతి సాంబశివరావు, ఎల్ వెంక టేశ్వర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..**

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన ఎన్టీఆర్ వీరాభిమాని కొల్లా సైదు బాబు ఇటీవల మృతి చెందటంతో పట్టణానికి చెందిన ఎన్టీఆర్ అండ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో బుధవారం రూ.10వేల ఆర్థిక సాయాన్ని కుటుంబసభ్యులకు అందించారు. జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదినం సందర్భంగా ఈ సాయాన్ని అందించినట్టు గౌస్ తెలిపారు.



# దుగ్గిరాల ఘనంగా హనుమ జయంతి వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం హనుమజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .మండలంలోని దుగ్గిరాల, ఈమని పెదకొండూరు ,చెన్నకేశవ నగర్ పెదపాలెం, రే వీంద్రపాడు తదితర గ్రామాలలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహాల వద్ద హనుమ జయంతి వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. శివాలయం సెంటర్ నుండి చెన్నకేశవ నగర్ ,రైలుపేట మీదుగా కొత్త లాగుల వద్ద ఉన్న 48 అడుగుల అభయ అభయాంజనేయ స్వామి విగ్రహం వరకు గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అంకురార్పణ కలశారాధన విగ్నేశ్వర పూజ పంచామృతాలు ,అభిషేకాలు హెూమాలు ,తమలపాకులు పూజ. తోపాటు విశేష అలంకరణ చేశారు. గ్రామంలోని భక్తులు మహిళలు ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు, మహిళలు తదితరులు, పాల్గొన్నారు..



# ఘనంగా హనుమన్ జయంతి



**తెనాలి, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని బోస్ రోడ్ లోని శ్రీ చిట్టి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో 101 వ హనుమన్ జయంతి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. మన్యు సూక్త అభిషేకా నంతరం తమలపాకులు సింధూరంతో సహస్రనామ పూజ, వివిధ పుష్పాలతో అలం కరణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల భక్తులు విశేషంగా స్వామివారిని దర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు ప్రభల వెంకటసుబ్బయ్య కుటుంబీకులు పూజా కార్యక్రమాలు పర్యవేక్షణ చేశారు. స్వామివారి పూజా కైంకర్యాలు ఆలయ అనువంశిక అర్చకులు దీవి యోగానంద చక్రవర్తి, దీవి శ్రీనివాస గౌతమ్, దీవి పవన్ కుమార్, దీవి వేణుమాధవ షణ్ముఖ వర్ధన్ నిర్వహించారు.

## గుంటి ఆంజనేయస్వామి గుడిలో చీఫ్ విప్ జీవీ దంపతుల ప్రత్యేక పూజలు



**వినుకొండ, మేజర్ న్యూస్:**

వినుకొండ పట్టణంలోని గుంటి ఆంజనేయస్వామి గుడి నందు హనుమజ్జయంతి సందరర్భాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణం ప్రసిద్ధ శ్రీ గుంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. సతీమణి లీలావతితో కలసి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన చీఫ్విప్ జీవీ ఆంజనేయులు ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున భక్తులు తరలిరావడం ఎంతో బాగా అనిపించిందన్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు గుంటి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీకి, విరాళాలు ఇచ్చిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని రైతు సేవ కేంద్రం

నూజెండ్ల మేజర్ న్యూస్: అధికారుల అలసత్వానికి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు రైతు సేవ కేంద్రం లో విధులు ప్రారంభించాల్సిందిగా సకాలంలో అధికారులు విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం ఇస్తున్నారు. తాజాగా నూజెండ్ల మండల కేంద్రమైన ఉదయం పనుల నిమిత్తం వచ్చిన రైతులకు తలుపులు మూసేసి వెక్కిరిస్తున్నట్టు ఉండటంతో రైతులు ఆగ్రహం చేశారు 11:34 గంటల వరకు అధికారులు ఎవరూ విధులకు హాజరు కాలేదు గురువారం ఇదేవిధంగా అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తున్నార ని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




# ప్రజల మధ్య మతం పేరుతో అన్కైక్యతను సృష్టిస్తున్న బి.జె.పి

## సిపియం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి




**గుంటూరు మేజర్ న్యూస్ :**

కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చాక భారత రాజ్యాంగంలోని లౌకిక స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని, ప్రజల మధ్య మతం పేరుతో అన్కైక్యతను సృష్టిస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి అన్నారు. గురువారం 2/7 బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.నళినీకాంత్ అధ్యక్షతన సిపియం జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డి.రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశన్నంటు తున్నాయని, మరోవైపు ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడగట్టి ఐక్యంగా పోరాడాలని దేశాన్ని రక్షించుకోవాలని చెప్పారు. ఇటీవల కాలంలో కాశ్మీర్లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో 26 మంది భారత పౌరులు మరణించారని దీనికి కారణమైన ఉగ్రవాదులను శిక్షించాలని, ఈ పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యలను నిలువరించాలని కోరారు. నిరంతరం యుద్ధాన్ని ప్రోత్సహించే అమెరికా అద్యక్షులు ట్రంప్ భారత్– పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని నిలుపుదల చేసింది నేనే అని ప్రకటించిండం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తుందన్నారు. ఈ విధానాలకు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మతోన్మాద బి.జె.పిని ఒంటరిచేసి ఓడిరచాలని సిపియం అఖిల భారత మహాసభ పిలుపుకు అనుగుణంగా పార్టీని సమాయత్తం చేయాలన్నారు.సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో టి.డి.పి కూటమి ప్రభుత్వం బి.జె.పి విధానాలనే అమలు చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలోను, రాజధానికి నిధులు కేటాయింపు, ప్రత్యేకహెూదా, విభజన హామీల అమలు విషయంలో కేంద్రాన్ని నిలదీయడంలో వెనకాడుతున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు జరపాలని, విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్మీటర్ల బిగింపు నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని లేనిచో ఆందోళనకు పూనుకుంటామన్నారు.

సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు ఇవ్వాలన్నారు. నల్లబర్లీ పోగాకును ప్రభుత్వమే మద్దతు ధరకు కొనగోలు చేయాలని, గుంటూరు ఛానల్ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఇ.అప్పారావు, ఎన్.భావన్నారాయణ, ఎమ్.రవి, బూరుగ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వి.జవహర్లాల్, బి.లక్ష్మణరావు, ఎమ్.ఎ.చిష్టీ, బి.సుధాకిరణ్, ఎల్.అరుణ, యు.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి డాక్టర్ పట్టా అందుకున్న సిహెచ్ రవికుమార్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:**

ఆలపాడు గ్రామమునకు చెందిన చేబ్రోలు రవి కుమార్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ బాబు తెలిపినట్లుగా రవికుమార్ తెలిపారు. డెవల ప్మెంట్ విభాగ పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య కే. సోమశేఖర్ పర్యవేక్షణలో యాన్ ఇంపాక్ట్ ఆఫ్ మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ స్కీమ్ అండ్ సోషియో ఎకనా మిక్ కండిషన్స్ ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్ ఏ స్టడీ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఆంధ్రప్రదేశ్ పరిశోధన గ్రంథం సమర్పించి నందుకు డాక్టరేట్ను అందుకున్నట్లు రవికుమార్ తెలిపారు. డాక్టరేట్ పొందిన రవి కుమార్ను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అంబే ద్కర్, సురేష్, రమేష్ బాబు తదితరులు అభినందించారు.

## మాచవరంలో ఘనంగా శ్రీ హనుమాన్ జన్మదినం వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :**

మాచవరం ఆర్యవైశ్య శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమాన్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరూ స్వామి వారికి కుంకుమార్చనతో పాటు గంధ సిందూరంతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నూటక బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మండలంలో చెనైపాలెం, వేమవం, కొత్తపాలెం, గంగిరెడ్డి పాలెం, పిల్లుట్ల, మల్లవోలు, కొత్తగణేషునిపాడు,పలు దేవాల యంలో ఘనంగా హనుమాన్ జన్మదినం వేడుకలు నిర్వహించారు. పూజారి, మహిళలు, పూజా కార్యక్రమాలు చేపట్టారు. గర్భాలయం లోని సీతారామ లక్ష్మణ స్వాములకు పూజలు నిర్వహించారు ఆలయ ధర్మకర్తలు వంకాయల కాశీ విశ్వనాథం వంకాయల రమేష్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు అందజేశారు.


## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి యజ్ఞ మహెూత్సవములో పాల్గొన్న యరపతినేని నిఖిల్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

స్థానిక శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానములో వేంచేసి ఉన్న శ్రీరామ పాద సేవా దురంధరుడు నవ వ్యాకరణ శాస్త్ర కోవిదుడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారు జయంతి యజ్ఞ మహెూత్సవము అత్యంత వైభవపేతముగా వేద పండితులు బ్రహ్మశ్రీ కొమ్మూరి విశ్వపాచార్యుల వారి ఆధ్వర్యంలో వేదోక్తముగా ఉదయం ఐదు గంటల నుండి స్వామివారి సుప్రభాత సేవతో మొదలై స్వామివారికి పంచామృత అభిషేకములు విశేష అలంకరణలు మహిళా మండలి భక్త సమాజం వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణము మహా ప్రసాద వితరణ కార్యక్రమములన్ని విశేషంగా జరిగినాయి. ఈ హనుమజ్జయంతి మహెూత్సవ కార్య కార్యక్రమానికి దేవస్థాన అధ్యక్షులు గుండా నారాయణరావు, వడ్డవల్లి రమేష్, నెమలికొండ శ్రీనివాసాచారి, దార్ల ఆంజనేయ చారి ఆధ్వర్యంలో జరుగుతున్న హనుమజ్జయంతి ఉత్సవాలని యువ నాయకులు యరపతినేని నిఖిల్బాబు, గొంట్ల శ్రీనివాస రావు, సుతారు మల్లేశ్వరరావు, మిరియాల వీర బ్రహ్మాచారి, మల్లెం నరసయ్య చారి, భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాలను జయప్రదం చేశారని దేవస్థానం అధ్యక్షులు గుండా నారాయణరావు తెలియపరిచారు.

## నరసరావుపేటలో ఘనంగా హనుమజ్జయంతి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక పాలపాడు రోడ్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆలయ ధర్మకర్త శ్రీనివాసరావ, సాని కొమ్ము సుబ్బారెడ్డి, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి, నంద్యాల దామోదర్ రెడ్డి, ఎడ్వర్డ్ పేట సర్పంచ్ జిడ్డు ఎర్రయ్య, నరసరావుపేట నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు భూదాల కళ్యాణ్ ,హన్ను తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు లో 29 న పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ విజయవంతం చేయాలి

## క్రైస్తవ సమాజానికి క్రైస్తవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల రాజు పిలుపు

గుంటూరు రూరల్ మేజర్ న్యూస్

ఎస్సీ ఎస్టీ బిసి క్రైస్తవ ముస్లిం మైనార్టీల అధ్వర్యంలో క్రైస్తవ సేవా సంఘం జేవీసీ ఈనెల 29 గురువారం సాయంత్రం ఐదు గంటలకు లాడ్జి సెంటర్ సమీపంలోని ఎల్ ఈ ఎం స్కూలు నందు హతసాక్షి ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు క్రైస్తవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల రాజు తెలిపారు. అరండల్ పేట లోని స్థానిక చర్చిలో జరిగిన విలేకరుల సమావేశంలో మల్లెల రాజు మాట్లాడారు ఎలాంటి రాజకీయ వేదికతో కూడినది కాదని దైవజనులు సేవకులు దివంగతులు పగడాల ప్రవీణ్ మరణాన్ని స్మరించుకుంటూ చేసే సంస్మరణ సభ మాత్రమేనని అందరూ ఆహ్వానితులేనని రాజు పేర్కొన్నారు. ముఖ్యంగా పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతి క్రైస్తవ లోకానికి తీరనిలోటని క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కోరుతూ క్రైస్తవ సమాజం అందరూ ఐక్యతతో ముందుకు సాగేందుకు ఈ సంస్మరణ సభను ఏర్పాటు చేసినట్లు మల్లెల రాజు తెలిపారు. అన్ని క్రైస్తవ సంఘాల సేవకులు సహవాస సంఘాలు దళిత ప్రజా సంఘాలు బీసీ సంఘాలు ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్యతతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ప్రవీణ్ పగడాల మరణం అనుమాన స్పదమే అయినప్పటికీ ఉన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పుకు కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. క్రైస్తవ లోకం ఒక మంచి దైవ సేవకుడిని




కోల్పోయిందని ఆయన మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని సంస్మరణ సభ ద్వారా ఆయనకు ఘన నివాళులు అర్పించడానికి కుల మతాలకు తావు లేకుండా అన్ని సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రవీణ్ పగడాలకు నివాళులర్పించాలని మల్లెల రాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. త్వరలో గుంటూరులో పాస్టర్ ప్రవీణ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు ప్రవీణ్ పగడాల మృతి పట్ల నినాదాలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు స్టాలిన్ బాబు, ప్రేమరాజు, జయసుధ, శ్యాంప్రసాద్, విల్సన్, పాల్ మనోహర్, ఆనంద పాల్, బుస్సా రత్న ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హనుమత్ జన్మదినోత్సవం

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణం మహారాష్ట్ర వీధిలో నెలవైవున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు గురువారం వైశాఖ బహుళ దశమి శ్రీ హనుమత్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సామూహిక సింధూరార్చన 516 మామిడి ఫలాలతో విశేష అర్చన ను జాజం శ్రీనివాసరావు, కదం హనుమంతరావు, ఉపాసి రాజేషు నిర్వహించారు. తదుపరి అష్టోత్తర శతనామావళి హనుమాన్ చాలీసా పారాయణము భక్త సంగీత కార్యక్రమం దేవస్థానం నందు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు విజయ నరసింహాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త రామకృష్ణ, దేవరశెట్టి కిషోర్, జాజం లక్ష్మి, వసుంధర, లింగోజి ,కృష్ణ సాయి వెంకటేశ్వర్లు సుకన్య పాల్గొన్నారు.



# మద్యం దుకాణాలు ఆకస్మిక తనిఖీ

ఈపూరు మేజర్ న్యూస్:

ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలలో భాగంగా రొంపిచర్ల మండలం, రొంపిచర్ల గ్రామంలోని నీలకంటేశ్వర వైన్స్, త్రికోటేశ్వర వైన్స్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. దీనికి ముందుగా పై మద్యం దుకాణాలు వద్ద ఆకస్మికంగా డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి మద్యం అమ్మకం ధరలను నిర్ధారించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బహిరంగంగా పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరము అని, కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.



# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :

గుంటూరు నల్లపాడు రోడ్డు నందు టిడిపి 25 డివిజన్ అధ్యక్షుడు గాలం వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, నూతన రెస్టారెంటును గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ సుమారు రూ 60 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లో మంచి నీటిని కేవలం రూ.5/– లకే 20 లీటర్లు అందించటం అభినందనీయమన్నారు. సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అదే విధంగా పలువురు కార్యకర్తలు కలిసి ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ను కూడా ప్రారంభించుకోవటం జరిగింది. కార్యకర్తలు స్వతహాగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి పలువురుకి జీవనోపాధిని కల్పించటం అభినందనీయ మన్నారు. వీరి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

# నాగార్జున సాగర్ కుడి కాలువకు తాగునీరు విడుదల

మాచర్ల మేజర్ న్యూస్:

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువకు గురువారం అధికారులు తాగునీటి ని విడుదల చేశారు.కృష్ణానది యాజమాన్య బోర్డు ఆదేశాలతో కుడికాలువ 2,3 వ గేట్ల ద్వారా 5,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.తాగునీటి అవసరాల నిమిత్తం 4 టీఎంసీల నీటిని రోజుకు 5,500 వేల క్యూసెక్కుల చొప్పున 8 రోజుల పాటు విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.కుడి కాలువ పరిధిలోని చెరువులను,కుంటలను నింపుకొని తాగునీటి అవసరాలకు వాడుకోవాలని అధికారులు సూచించారు.



## జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ లో ఎస్.ఆర్.ఎం యూనివర్శిటీ తమిళనాడు టీం విజయం

వెల్దుర్తి మేజర్ న్యూస్ :

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం లోని శిరిగిరిపాడు గ్రామం నందు శ్రీ వీరాంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంటు మహిళల జట్టు విభాగంలో తమిళనాడుకు చెందిన ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ జట్టు ఫైనల్ లో విజయం సాధించింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్ లో సదరన్ రైల్వేస్ చెన్నై జట్టు మరియు ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ చెన్నై జట్టు లు పోటీ పడగా ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. ఫైనల్ లో విజయం సాధించిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు 75 వేల రూపాయల బహుమతిని గెలుచుకుచుకున్నారు. రన్నరప్ గా నిలిచిన సదరన్ రైల్వేస్ తమిళనాడు జట్టు 50 వేల రూపాయలు బహుమానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు కుర్రి శివారెడ్డి, కళ్ళం రామాంజిరెడ్డి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## " చలో విజయవాడ" జయప్రదం చేయండి

తాడేపల్లి, మేజర్ న్యూస్:

జూన్ 5వ తేదీన రాష్ట్ర ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. అనంతరం చలో విజయవాడ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వీరాంజనేయ స్వామికి ఆకు పూజ

తెనాలి, మేజర్ న్యూస్ : స్థానిక మారిసిపేటలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం (రామభక్త అప్పల స్వామి గుడి) లో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామికి ఆకు పూజ, ప్రాతఃకాలార్చన, వడమాల మరియు అప్పలమాల సమర్పించడం అయినది, హనుమత్ జయంతి రోజు స్వామివారికి విశేష కార్యక్రమాలు లో భాగంగా భక్తుల చేత పంచామృత అభిషేకం, డ్రై ఫ్రూట్స్ పళ్ళరసాలతో అభిషేకం తమలపాకులతో సహస్రనామావళి పూజ, మరియు, మామిడి పండ్లతో అష్టోత్తరం, ఎంతో విశేషమైన మన్య సూక్తం హోమాం జరిపిస్తున్నట్లు, భక్తులందరూ తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ధర్మకర్త లంక శివానంద్ కుమార్ తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు..కునపల్లి నారాయణస్వామి లంక శివానంద కుమార్, లంక శివాంజనేయ ప్రసాద్ పర్యవేక్షించగా, విష్ణుభట్ల ఆంజనేయ శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు. ధనుష్ సుబ్రహ్మణ్య శర్మ కార్యక్రమాలను జరిపించారు.

# ఘనంగా హనుమత్ జయంతి ఉత్సవాలు

## విశేష అలంకరణల్లో దర్శనమిచ్చిన ఆంజనేయుడు

యద్దనపూడి, మేజర్ న్యూస్:

మండలంలో హనుమత్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మారుతి ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. జయంతిని పురస్కరించుకుని వేకువజాము నుండే పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు జరిగాయి. ఫలపుష్పనాగవల్లీ దళాలతో అలంకారకృతుడైన అంజనీపుత్రుడిని దర్శన భాగ్యం కోసం భక్తులు బారులుదీరారు. తమ నూతన వాహనాలను ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు చేశారు. బోయపాలెంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో నూతన వాహనాలతో ప్రదక్షిణలు నిర్వహించారు.

బోయపాలెం హైవే పక్కనే ఉన్న శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం స్వామివారికి చందనాలంకరణ చేసి మామిడిపండ్లతో విశిష్ట పూజలు జరిపారు. హోమపూజలు సీతారాముల శాంతి కల్యాణం మహోత్సవంగా సాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వేలాదిగా వచ్చిన భక్తులు ప్రసాదం స్వీకరించారు. సొలస భూసమేత రంగానాయక స్వామి ఆలయ ప్రాంగణంలోని సిద్ధాంజనేయస్వామి ఉపాలయంలో విశేష అలంకరణ చేసి, మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు చేశారు. యద్దనపూడి పురాతన ఆలయం రణవీరాంజనేయస్వామికి పాలభిషేకం చేసి మకరతోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. మెయిన్ బజార్లో చిన్నాంజనేయస్వామిగా పిలిచే ప్రపత్తి ఆంజనేయస్వామి ఆలయంలో ఆకులతో అలంకారకృతుడై భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లోనూ భక్తులు పోటెత్తారు. అన్ని ఆలయాల్లోనూ ఆకుపూజలు విశేషంగా జరిగాయి.

హనుమాన్ పారాయణం, భజనలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయాలకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. జాలాది హరిహరదత్త క్షేత్రం ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయస్వామి, బోయపాలెంలోని హరిహరక్షేత్రంలోని ప్రసన్నాంజనేయ స్వామి, తిమ్మాపురంలోని అంజన్నస్వామి, కొత్తసొలసలోని వీరాంజనేయస్వామి ఆలయాల్లో, కోటగ్రామంలోని వీరాంజనేయస్వామి తదితర ఆలయాల్లో పూజలు చేసి ప్రసాదాల పంపిణీ చేశారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి

- ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ సుబ్బా నాయుడు వెల్లడి
- బాధ్యతలు స్వీకరించిన సుబ్బానాయుడు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రైతులకు అండగా ఉండి వారి పండించిన పంటలకు మంచి ధర అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తానని ఆంధ్రరాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. గురువారం ఆంధ్రరాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయం వడ్డేశ్వరం లో వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెం నాయుడు సమక్షంలో ఆంధ్రరాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్ గా మాలేపాటి సుబ్బానాయుడు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్ మాలేపాటి సుబ్బానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఐటి మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో నాకు ఈ స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు ధన్యవాదాలు. నాది రైతు కుటుంబమని, 1983 నుండి తెలుగుదేశం పార్టీ పుట్టినప్పుడు నుండి పార్టీలోనే కొనసాగుతున్నామని, నా తండ్రి జెడ్పిటిసి గా పార్టీ పదవులు చేశాడని తెలిపారు. అగ్రో ఇండస్ట్రీస్ ను ఇంకా అభివృద్ధి చేసి రైతులకు అండగా ఉండి, రైతులకు మేలు చేసే విధంగా ప్రతి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరిస్తామన్నారు. ఈరోజు మరవలేని రోజని రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు మంచి ధర ఉండేలా అగ్రోస్ చైర్మెన్ గా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తానని, రైతుల అభివృద్ధికి పాటుపడతానని, రైతులకు అన్నీ వేళలా అండగా ఉంటానని తెలియజేశారు. మంచైనా, చెడైన పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 74 సంవత్సరాల వయసులో 18 గంటలు పని చేస్తున్నారని, మేము కూడా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామన్నారు.

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

- జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ వెల్లడి
- జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- మెరుగైన జీవనానికి దోహదం

**గుంటూరు జిల్లా మేటి దినపత్రిక సూర్య బ్యూరో**

యోగా" ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, యోగా మెరుగైన జీవనానికి దోహదపడుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్ లో జూన్ 21 వరకు జరగనున్న యోగాంధ్ర 2025 క్యాంపైన్ అమలు పై తీసుకోవాల్సిన చర్యలు గురించి జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్కే.ఖాజావలి తో కలసి ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీష్నర్లు, మండల గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 21వ తేదిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం వేదికగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి హాజరయ్యే యోగా దినోత్సవానికి 5లక్షల మందికి తగ్గకుండ గిన్నీస్ రికార్డ్ సాధించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు నుండి 26 రోజుల పాటు యోగాంధ్ర–2025 పేరుతో జిల్లాలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. జిల్లాలో మాస్టర్ ట్రైనర్స్ ను ఏర్పాటు చేసి వారి ద్వారా మండల గ్రామ స్థాయిలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో ఆధ్యాత్మిక ప్రదేశాలలో యోగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి మండల గ్రామ, వార్డు స్థాయిలలో ప్రజలకు ట్రైనర్స్ ద్వారా యోగా వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని ప్రతి ఒక్కరూ యోగా అభ్యాసాన్ని తమ జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో జరిగే యోగా కార్యక్రమం ప్రజలకు ఆశక్తి కల్పించడానికి రాజకీయ నాయకులు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఎంపిటిసి లు, శాసన సభ్యులు, శాసన



మండల సభ్యులు నామినేటెడ్ డైరక్టర్లు, చైర్మెన్ ను ఇన్వాల్వ్ చేయాలన్నారు. మండల, గ్రామాలలో 100, 150 మంది యోగా చేసేందుకు విలున్న ప్రదేశాలను స్కూల్స్, కాలేజీలు, గోడౌన్స్ ను గుర్తించాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు, యోగా గురువులు, వైజాగ్ వెళ్ళటానికి ఆశక్తి కలిగిన వారు www.yogandhra.ap.gov.in వెబ్సైట్ లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే సచివాలయ కార్యదర్శుల ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చున్నారు. యోగంధ్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో జిల్లాకు ఒక థీమ్ ప్రకటించదని, గుంటూరు జిల్లాకు జూన్ 20వ తేదిన కల్చరల్ థీమ్ నిర్వహించనున్నదని, ఇందులో పాల్గొనే వారికి కూడా ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు నగర పాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ యోగా కార్యక్రమం ప్రభుత్వమునకు చాలా ప్రతిష్టాత్మక కార్యక్రమన్నారు. జూన్ 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పాల్గొంటున్నందున కార్యక్రమాన్ని జయప్రదం చేయటానికి జిల్లాలోని అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్జిఓ లు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్కౌట్ అండ్ గైడ్స్, స్టేక్ హెూల్డర్స్ ఇన్వాల్వ్ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ గుంటూరు జిల్లాను మంచి సలహాలతో, పబ్లిసిటీ తో యోగా పై కాంపిటీషన్స్ నిర్వహించి జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. మినీ శంకరన్ హాల్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, జెడ్పి సిఈఓ జ్యోతి బసు, డ్వామా, డిఆర్డిఏ, హౌసింగ్ పిడి లు శంకర్, విజయలక్ష్మీ, ప్రసాద్, డిపిఓ నాగసాయి కుమార్, ఎస్ఈ పంచాయతీ రాజ్ గుర్రం బ్రహ్మయ్య, డిఎస్డబల్యూఎస్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.విజయలక్ష్మీ, ఉపాధి కల్పన అధికారి దుర్గా బాయి, సిపిఓ శేషశ్రీ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ప్ర... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్: 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్: 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్: 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్: 9030880455
జి.హిరణ్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్: 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్: 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్: 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్: 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్: 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్: 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్: 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్: 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి – సెల్: 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్: 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్: 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్: 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్: 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్: 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్: 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్: 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్: 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్: 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్: 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్: 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్: 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్: 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్: 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్: 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్: 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటి రిపోర్టర్ – సెల్: 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్: 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ – సెల్: 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్: 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్: 7396234032
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్: 8309237441

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.